సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం, 19, ఆగస్టు, 2022



సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు . 8లో

గంజాయిపై ఉక్కుపాదం

గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. కొయ్యూరు పోలీసులు గంజాయి నిర్మూలనపై పూర్తిగా దృష్టి సారించాలని ఆయన సూచించారు. 3లో





మన్నెంలో మొనగాడు

- మార్షల్ ఆర్ట్సలో రారాజు చిట్టిబాబు
- కరాటేలో రాణింపు..
- మరోపక్క వీఆర్వోగా కొలువు 8లో


జ్ఞాపకాలు సజీవం



అందమైన జీవితానికి జ్ఞాపకాలు ఉండాలి. అవి నిట్టూర్పులో ఓదార్పును, కష్టకాలంలో కొండంత ధైర్యాన్నే కాదు.. ఆత్మీయత, అనురాగాలను పంచగలగాలి. మన తరం జ్ఞాపకాలు సజీవంగా దాచుకునేందుకు.. గతించిన కాలాన్ని కళ్లెదుట గుర్తు చేసుకునేందుకు మనకు అందుబాటులో ఉన్న ఏకైక సాధనం కెమెరా. కెమెరా కళ్ల నుంచి ఆవిష్కృతమయ్యే ప్రతి ఫొటో లక్ష పదాలతో సమానం. ఒక్క మాటలో చెప్పాలంటే జీవితాన్ని నెగిటివ్ నుంచి పాజిటివ్‌లోకి చూడటం ఫొటోను చూసి నేర్చుకోవాలేమో? ఆధునిక యుగంలో నెగిటివ్‌ల సాధనంలో డిజిటల్ పరిజ్ఞానం తన విస్తృతిని పెంచుకున్నా.. ఇప్పటికీ నాటి చిత్రరాజాలే మేటివి అన్నది నిన్నటితరం అభిప్రాయం. నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే.

సెంటర్‌స్ప్రెడ్‌లో..

కారడవిలో కాంతిపుంజం



- పూర్తి విదేశీ పరిజ్ఞానంతో మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం
- స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ప్రారంభమైన మొదటి విద్యుత్ కేంద్రం
- ఆధునికీకరణకు ఆంధ్రా– ఒడిశా రాష్ట్రాల సమ్మతి
- నేడు ఆవిర్భావ దినోత్సవం

ఆంధ్రా – ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం 67 ఏళ్లుగా వెలుగులు అందిస్తూ.. 68వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. భారతదేశానికి స్వాతంత్య్రం రాకముందే ఈ జల విద్యుత్ కేంద్రం నిర్మాణానికి ఆయువు పోసుకుంది. భారతదేశ మొట్టమొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా 1955 ఆగస్టు 19న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని విశాఖపట్నం నుంచి ప్రారంభించారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో..

న్యూస్‌రీల్

వంద మంది గిరిజన విద్యార్థులకు శిక్షణ

సాక్షి, పాడేరు : ఈ విద్యాసంవత్సరంలో వంద మంది గిరిజన విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, నీట్ తదితర ప్రవేశపరీక్షలకు శిక్షణ అందిస్తామని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత ఏడాది మారికవలస శిక్షణ కేంద్రంలో ఐఐటీ, జేఈఈ ప్రవేశపరీక్షలకు 50 మందికి, నీట్‌కు 30మంది, లాసెట్‌కు 20 మందికి శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు రెండు దఫాలుగా రాత పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీవిద్యార్థులకు ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తామని, ఎంపికైన విద్యార్థులకు సమాచారం అందిస్తామని పీవో పేర్కొన్నారు.

గిరిజన విద్యాసంస్థల్లోకి బయట వ్యక్తుల ప్రవేశం నిషేధం

సాక్షి, పాడేరు : గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జువెనైల్ జస్టిస్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ విద్యా సంస్థల లోపలికి బయట వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించినట్టు గిరిజన సంక్షేమశాఖ డీడీ ఐ.కొండలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లోకి బయట వ్యక్తులను అనుమతించ వద్దని ఇప్పటికే అన్ని గిరిజన విద్యా సంస్థలకు ఉత్తర్వులు మిగతా 6వ పేజీలో ▶

ఇక సత్వర వైద్యం

- కొత్తగా మూడు పీహెచ్‌సీలు మంజూరు
- శరవేగంగా మరో మూడు పీహెచ్‌సీల భవనాల నిర్మాణాలు
- రంపచోడవరం ఏరియా ఆస్పత్రి స్థాయి పెంపు
- నూతనంగా మల్టీస్పెషాల్టీ ఆస్పత్రి నిర్మాణం
- పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆరు కొత్త పీహెచ్‌సీలకు ప్రతిపాదనలు

రంపచోడవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విశేష కృషి చేస్తున్నారు. ప్రాథమిక వైద్య సేవలతో పాటు మల్టీ స్పెషాల్టీ సేవలను గిరిజనులకు మరింత చేరువ చేసేందుకు చర్యలు చేపట్టారు. రంపచోడవరం డివిజన్‌లో కొత్తగా మూడు పీహెచ్‌సీలను మంజూరు చేయడంతో పాటు, శిథిలావస్థకు చేరిన మరో మూడు పీహెచ్‌సీల భవనాల స్థానంలో కొత్తవాటిని మంజూరు చేశారు. డివిజన్ కేంద్రం రంపచోడవరంలో ఏరియా ఆస్పత్రి స్థాయిని వందపడలకు పెంచారు. కొత్తగా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి మంజూరు చేశారు. ఈ భవనాల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. పాడేరు ఐటీడీఏ పరిధిలో ఆరు కొత్త పీహెచ్‌సీలకు ప్రతిపాదన పంపారు.

దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా 44 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. దీంతో అక్కడ ఉన్న పీహెచ్‌సీలను వెలగలపల్లి, సీతపల్లి, పెదభీంపల్లిల్లో ఏర్పాటు చేశారు.దేవీపట్నం మండలం పెదభీంపల్లిలో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి రూ.1.51కోట్లు, వెలగలపల్లిలో భవన నిర్మాణానికి రూ.1.55 కోట్లు, రంపచోడవరం మండలం సీతపల్లిలో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి రూ.1.52కోట్లు మంజూరు చేశారు. శిథిలావస్థకు చేరిన అడ్డతీగల మండలం దుప్పిలపాలెంలో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి రూ.1.52 కోట్లు, గంగవరంలో భవనానికి రూ.1.52 కోట్లు, మంగంపాడు పీహెచ్‌సీ కోసం రూ.1.66 కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ భవనాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.



సీతపల్లిలో కొత్త పీహెచ్‌సీ భవనం

రూ.48 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ

రంపచోడవరంలో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఉన్న ఏరియా ఆస్పత్రిని ఆనుకునే కొత్త భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం రూ.48కోట్లు కేటాయించింది. నిర్మాణం పూర్తయితే రంపచోడవరంలోనే పూర్తి స్థాయిలో ఆధునిక మిగతా 6వ పేజీలో ▶



మృతుడి భార్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

న్యాయం కావాలి

- బాధిత కుటుంబాన్ని అయ్యన్నపాత్రుడు ఆదుకోవాలి
- మృతుడి భార్యతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకుల ఆందోళన
- బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి,గణేష్

నర్సీపట్నం: గిరిజనుడి మృతికి కారణమైన భవన నిర్మాణదారుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ డిమాండ్ మిగతా 6వ పేజీలో ▶

భారత ప్రభుత్వము ఆర్థిక మంత్రిత్వ శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

ఆర్థిక సేవల యొక్క విభాగము

31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

సత్యమేవ జయతే

అమ్మకం ప్రకటన-కమ్-ఇ-వేలం అమ్మకం ప్రకటన స్థిరాస్తుల వివరములు

(ఆదాయము పన్ను శాఖ చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ 52(2) చూడండి)

R.P.No.841/2019 in O.A.No.1307/2018

ఐడిబిఐ బ్యాంక్ లి., రిటైల్ అస్సెట్ సెంటర్, డి.నెం.9-14-15, పైడా ఛాంబర్స్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం. ... సర్టిఫికేట్ హోల్డర్

మరియు

శ్రీ నరేంద్ర అగిరు మరియు ఇతరులు ... సర్టిఫికేట్ ఋణగ్రహీత

విశాఖపట్నం, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారి గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి గారిచే బ్యాంక్‌లకు చెల్లించవలసిన బకాయిలు మరియు ఆర్థిక సంస్థలు క్రింద గల **O.A. No.1307/2018** ద్వారా **తేది.01.02.2021** న రికవరీ సర్టిఫికేట్ జారీ చేయబడినది మరియు సదరు ఆదేశములు అమలు చేయుటకు పంపడమైనది. రికవరీ సర్టిఫికేట్ నందు వివరముగా చెప్పిన ఆదేశముల ప్రకారం **రూ.57,70,562.34** పై (అక్షరాల యాభై ఏడు లక్షల డెబ్బై వేల ఐదు వందల అరవై రెండు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) **తేది.12.12.2018** నుండి @12.75% నెలవారీ వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు కాస్ట్స్ మొ॥వి ఈ దిగువ ఋణగ్రహీతలు నుండి తిరిగి వసూలు చేయబడును.

1) **శ్రీ నరేంద్ర అగిరు, తండ్రి. శ్రీ (లేటు) కిష్టయ్య**, డి.నెం.11-9-115, లక్ష్మీ నగర్ కాలనీ, కొత్తపేట ఎక్స్ రోడ్డు, రోడ్డు నెం.2, సరూర్ నగర్, హైదరాబాద్-500035. ...CDR-1

2) **శ్రీమతి వీరమణి అగిరు, భర్త. శ్రీ నరేంద్ర అగిరు**, డి.నెం.11-9-115, లక్ష్మీ నగర్ కాలనీ, కొత్తపేట ఎక్స్ రోడ్డు, రోడ్డు నెం.2, సరూర్ నగర్, హైదరాబాద్-500035. ...CDR-2

3) **శ్రీ ఎమ్. వెంకటేశం, తండ్రి. శ్రీ బాలరాజు**, డి.నెం.16-2-740/75 మరియు 78, వి.కె.డాగేనగర్, గడ్డి అన్నారం, దిల్‌షుక్ నగర్, హైదరాబాద్-500060. ...CDR-3

2. **తేది.29.07.2022** నాటికి యున్న బకాయి మొత్తం **రూ.75,66,270/- తేది.30.07.2022** నుండి @12.75% సాంవత్సరిక వడ్డీ ప్రకారం నెలవారీ వడ్డీ + బకాయి వసూలు పూర్తిగా అగువరకు వర్తించు కాస్ట్స్ మరియు ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

3. రికవరీ సర్టిఫికేట్ ప్రకారం సంతృప్తి చెందు విధంగా సర్టిఫికేట్ ఋణగ్రహీత యొక్క ఈ దిగువ చెప్పబడిన షెడ్యూలు స్థిరాస్తులను, ఈ దిగువ సంతకందారుడు **"ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం"** ద్వారా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : **https://www.bankeauctions.com** నందు ఈ దిగువ తెలియజేయబడిన తేది మరియు సమయంలో ప్రతిసారి 5 ని॥లు అపరిమిత పొడిగింపు నిబంధనతో అమ్మకం చేయుటకు ఇందుమూలముగా ఆదేశములు జారీచేసియున్నారు. అనగా వేలం ముగింపు ముందుగా బిడ్ వేయబడిన ఎడల ఇ-వేలం ముగింపు సమయము ప్రతిసారి 5 ని॥లు చొప్పున పొడిగించబడును. వేలం తేది, సమయం, రిజర్వు ధర జమచేయవలసిన ధరావతు సొమ్ము మొత్తము, బిడ్ పెంపుదల మొదలగునవి ఈ దిగువ ప్రతి ఐటమ్ / షెడ్యూలు ఆస్తి ఎదురుగా చెప్పబడినవి.

ఇ-వేలం తేది.23.09.2022 — **ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది.21.09.2022 (సా॥ 4.00 గం॥ల వరకు)**

క్ర.సం / ఐటమ్ నెం. / ప్లాట్ నెం.		ఆస్తుల వివరములు/ప్లాట్ యొక్క పరిమాణం (చ॥గ॥లలో)	రిజర్వు ధర (రూ॥లలో)	జమచేయవలసిన ధరావతు (రూ॥లలో)	బిడ్ పెంపుదల మొత్తం రూ॥లలో)	ఇ-వేలం సమయం మధ్యన*
01	16	167	రూ.6,68,000/-	రూ.66,800/-	రూ.5,000/-	ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు వేలం పూర్తి అగు వరకు 5 నిమిషాలు చొప్పున సమయం పొడిగించబడును*
02	24	267	రూ.10,68,000/-	రూ.1,06,800/-	రూ.10,000/-	
03	161	311.11	రూ.12,44,000/-	రూ.1,24,400/-	రూ.10,000/-	
04	203	267	రూ.10,68,000/-	రూ.1,06,800/-	రూ.10,000/-	
05	258	400	రూ.16,00,000/-	రూ.1,60,000/-	రూ.10,000/-	
06	278	267	రూ.10,68,000/-	రూ.1,06,800/-	రూ.10,000/-	
07	301	267	రూ.10,68,000/-	రూ.1,06,800/-	రూ.10,000/-	
08	302	267	రూ.10,68,000/-	రూ.1,06,800/-	రూ.10,000/-	
09	308	311.11	రూ.12,44,000/-	రూ.1,24,400/-	రూ.10,000/-	
10	303	267	రూ.10,68,000/-	రూ.1,06,800/-	రూ.10,000/-	

* వేలం సమయం – అపరిమిత 5 ని॥లు ప్రతిసారి పొడిగింపు, అనగా వేలం ముగియుటకు ముందుగా ఆమోదించిన బిడ్ ఉన్నచో ఇ-వేలం సమయం ప్రతిసారి 5 ని॥లు పొడిగించబడును.

4. సర్వీస్ ప్రొవైడరు యొక్క వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **"ఆన్‌లైన్ ఇ-వేలం"** నందు పాల్గొనవలసినదిగా కొనుగోలుదారులను ఆహ్వానించుచున్నారు. సర్వీస్ ప్రొవైడర్ యొక్క చిరునామా వివరములు : **మెస్సర్స్ సి1 ఇండియా ప్రై. లి., ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, నెం.301, గుర్గాన్, హర్యానా-122015. ల్యాండ్ లైన్ నెం.+91-124-4302000/21/22/23/24 సంప్రదించు వ్యక్తి : శ్రీ పి. ధరణీ కృష్ణ, ఫోన్ నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com.**

5. కాగోరు కొనుగోలుదారులు / బిడ్డర్లు తమ బిడ్ ప్రతులను సమర్పించుటకు మరియు ఇ-వేలం ద్వారా అమ్మకం విధానములు, ఆన్‌లైన్ నమోదు, యూజర్ ఐ.డి, పాస్‌వర్డ్, ఆన్‌లైన్ శిక్షణ పద్ధతులు లేదా ఏ సహాయము కొరకు సర్వీస్ ప్రొవైడరును సంప్రదించవలసి ఉంటుంది. మా వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** దర్శించటం ద్వారా ఇ-వేలం అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలిసికొనవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

6. ఆసక్తి గల కాగోరు కొనుగోలుదారులు తమ ధరావతు మొత్తము RTGS/NEFT/నిధులు బదిలీ ఇ-వేలం కలక్షన్ ఎస్ఆర్ఎ ఆపరేషన్స్ సస్పెన్స్ **ఖాతా సంఖ్య 03137000010793, ఐ.డి.బి.ఐ బ్యాంక్, సిరిపురం బ్రాంచి, IFSC Code IBKL0000031** వారి ఖాతాతో జమచేయవలెను మరియు ఆన్‌లైన్ బిడ్ ప్రతులు సంబంధిత వివరములు అనగా ధరావతు జమచేసిన ధృవీకరణ, **ఆధార్‌కార్డ్, పాన్‌కార్డ్, చిరునామా & గుర్తింపు ధృవీకరణలతో** పై టేబుల్ నందు చెప్పబడిన చివరి తేదీన కానీ లేదా ముందుగా సమర్పించవలెను మరియు బిడ్ ప్రతులు పూర్తిగా నింపబడి పై డాక్యుమెంట్ల స్వీయ ధృవీకరణలతో పాటుగా హార్డ్ కాపీ రిజిష్టర్ పోస్ట్ / స్పీడ్ పోస్ట్ / కొరియర్ ద్వారా ఈ దిగువ సంతకందారునకు **తేది.22.09.2022 సాయంత్రం 5.00 గం॥లలోగా** లేదా ముందుగా చేరునట్లుగా పంపవలెను. తపాలా ఆలస్యములు అంగీకరించబడవు. ప్రతీ ఆస్తికి ఎదురుగా గల ఐటమ్ నెం నందు చెప్పబడిన ధరావతు సొమ్ము జమచేసిన ధృవీకరణతో పాటుగా విడివిడిగా బిడ్ ప్రతులను సమర్పించవలెను.

7. ఏదేని విచారణలు వేలం అమ్మకం క్రింద యున్న స్థిరాస్తుల యొక్క హక్కు దస్తావేజులు శ్రద్ధగా పరిశీలించి తమంతట తామే సంతృప్తి చెందవలసినదిగా కోరుతూ దయచేసి **శ్రీమతి నిర్మల సౌజన్య యేలేటి, మేనేజర్ (మొబైల్ నెం.9505104000, ల్యాండ్ లైన్ నెం.0891-2871949) మరియు ఇ-మెయిల్ : ibkl0000031@idbi.co.in** వారిని సంప్రదించవలసినదిగా సూచించడమైనది.

<u>మొదటి ప్రతివాది తనఖా పెట్టిన షెడ్యూల్ ఆస్తుల వివరములు</u>

1) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1247/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.16 లోని 167 చ॥గ॥లు 139.63 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1247/2009** ప్రకారం దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : ప్లాట్ నెం.19, **దక్షిణం** : ప్లాట్ నెం.15, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.18.

2) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1244/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.24 లోని 267 చ॥గ॥లు 223.24 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1244/2009** ప్రకారం దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : ప్లాట్ నెం.27, **దక్షిణం** : ప్లాట్ నెం.23, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.25.

3) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1240/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.161 లోని 311.11 చ॥గ॥లు 260.12 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1240/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : ఇతరుల భూమి, **దక్షిణం** : ప్లాట్ నెం.162, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.160.

4) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1239/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.203 లోని 267 చ॥గ॥లు 223.24 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1239/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : ప్లాట్ నెం.214, **దక్షిణం** : ప్లాట్ నెం.202, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.204.

5) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1242/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.258 లోని 400 చ॥గ॥లు 334.44 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1242/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఇతరుల భూమి, **పడమర** : ప్లాట్ నెం.245, **ఉత్తరం** : ప్లాట్ నెం.257.

6) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1245/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.278 లోని 267 చ॥గ॥లు 223.24 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1245/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : ప్లాట్ నెం.285, **దక్షిణం** : ప్లాట్ నెం.277, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.279.

7) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1246/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.301 లోని 267 చ॥గ॥లు 223.24 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1246/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.302, **పడమర** : ప్లాట్ నెం.292, **ఉత్తరం** : ప్లాట్ నెం.300.

8) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1250/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.302 లోని 267 చ॥గ॥లు 223.24 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1250/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.303 స్థలం, **పడమర** : ప్లాట్ నెం.291, **ఉత్తరం** : ప్లాట్ నెం.301 స్థలం.

9) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1243/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.308 లోని 311.11 చ॥గ॥లు 260.12 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1243/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : ఇతరుల భూమి, **దక్షిణం** : ప్లాట్ నెం.309 స్థలం, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.307 స్థలం.

10) **<u>(రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1249/2009) :</u>** విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్ మరియు అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, రావాడ రెవెన్యూ గ్రామం, రావాడ పంచాయితీలో సర్వే నెంబర్లు 70/1, 70/2, 89/1, 89/2, 89/3, 89/4, 89/5, 89/8, 89/11, 90/1, 90/2ఎ, 90/2బి, 90/3, 90/4, 90/5, 90/6, 90/8, 90/9, 90/10, 90/11, 90/12, 90/13, 91/1, 91/2, 91/3, 91/4, 92/3, 92/4, 92/5, 92/6ఎ, 92/6బి, 92/6సి, 95/3 లలో వుడా అప్రూవ్డ్ ఎల్.పి.నెం.2/2009 (ఫైల్ ఆర్.సి.నెం.366/08/ పియల్‌జి/ఎల్3 ప్రకారం) ప్లాట్ నెం.303 లోని 267 చ॥గ॥లు 223.24 చ॥మీ॥లు విస్తీర్ణమునకు సమానమగు స్థలంలోని **"ప్రశాంతి కోస్టల్ విలేజ్"** పేరుతో వున్న లే అవుట్లో గల **శ్రీ నరేందర్ అగిరు గారికి చెందిన రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1249/2009 ప్రకారం** దిగువ ఖాళీ స్థలముల వివరములు. **<u>హద్దులు మరియు కొలతలు :</u> తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఇతరుల భూమి, **పడమర** : ప్లాట్ నెం.290 స్థలం. **ఉత్తరం** : ప్లాట్ నెం.302 స్థలం.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.11 ఆగస్టు, 2022 న జారీచేయబడినది)

(జి. వాసుదేవ రావు), రికవరీ ఆఫీసర్-I

గంజాయిపై ఉక్కుపాదం

- తోటల ధ్వంసంపై దృష్టి సారించాలి
- అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్
- కొయ్యూరు, మంప స్టేషన్ల పరిశీలన

కొయ్యూరు : గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. వేలాది ఎకరాల్లో తోటలను ఇది వరకు ధ్వంసం చేశారని గుర్తు చేశారు. కొయ్యూరు పోలీసులు గంజాయి నిర్మూలనపై పూర్తిగా దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఆయన గురువారం కొయ్యూరు, మంప స్టేషన్లను సందర్శించారు. స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టడానికి



స్టేషన్ల ప్రాంగణాన్ని పరిశీలన చేస్తున్న ఎస్పీ, పక్కన సీఐ, ఎస్‌ఐలు

కృషి చేయాలన్నారు. తోటలు ఎక్కడ పెంచుతున్నదీ సమాచారం వస్తే వెంటనే వాటిని ధ్వంసం చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఎక్కడైనా సారా తయారు లేదా విక్రయాలు చేస్తున్నట్టు సమాచారం వస్తే వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.

నిత్యం అప్రమత్తంగా ఉండాలి

మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అప్రమత్తతతోనే ఎలాంటి ముప్పునైనా తప్పించగలమని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుంచి శౌర్య పతాకం పొందిన కొయ్యూరు ఎస్‌ఐ దాసరినాగేంద్రను, మంత్రి అమరనాథ్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సీఐ స్వామినాయుడును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. దీనిలో మంప ఎస్‌ఐ లోకేష్‌కుమార్, ఆర్‌ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్లుప్తంగా...

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

బుచ్చెయ్యపేట : బుచ్చెయ్యపేట మండలం రాజాం వెదుళ్లగెడ్డలో నుంచి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం పట్టుకుని సీజ్ చేసినట్టు ఎస్‌ఐ కుమారస్వామి తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె



శ్మశానంలో తండ్రి అంత్యక్రియలు చేపడుతున్న దుర్గ

బుచ్చెయ్యపేట : కుమార్తె తండ్రికి తలకొరివి పెట్టి కన్న రుణాన్ని తీర్చుకున్న సంఘటన మేజర్ పంచాయతీ వడ్డాదిలో జరిగింది. గ్రామానికి చెందిన అదట్రా వరహాలబాబు అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఇతని కుమారుడు 15 ఏళ్ల కిందటే మృతి చెందగా తలకొరివి పెట్టేవారు లేకపోవడంతో కుమార్తె దొండా దుర్గ తండ్రికి తలకొరివి పెట్టడానికి ముందుకొచ్చింది. బంధువుల సహాయంతో తండ్రి శవాన్ని శ్మశానానికి తీసుకెళ్లి అంత్యక్రియలు జరిపింది.

108లో గర్భిణి ప్రసవం



ప్రసవం అనంతరం తల్లీబిడ్డలతో 108 సిబ్బంది

వై.రామవరం : అడ్డతీగల మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన కురసం కాసులు అనే గర్భిణిని ప్రసవం కోసం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం చేర్పించారు. పురిటి నొప్పులు ఎక్కువగా వస్తున్నా ఆమెకు ప్రసవం కాకపోవడంతో బుధవారం అర్ధరాత్రి అక్కడి వైద్యాధికారులు రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి రిఫర్ చేశారు. వై.రామవరం 108కు సమాచారం ఇచ్చారు. ఆస్పత్రి నుంచి గర్భిణిని రంపచోడవరం తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమెను నొప్పులు ఎక్కువ రావడంతో 108 ఈఎమ్‌టీ పి.శ్రీనివాసరావు, పైలెట్ రాఘవులు ప్రసవం చేయడానికి ప్రయత్నించి సఫలమయ్యారు. మగబిడ్డ జన్మించగా, తల్లీ బిడ్డలను క్షేమంగా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో అప్పగించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



ఎం.బి.పట్నంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ శేఖరం



గుమ్మడిగొండలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో మృతి చెందిన సుర్ల శ్రీరామ్

నాతవరం : మండలంలో విద్యుత్ షాక్ కొట్టి ఒకరు, గుర్తు తెలియని వాహనం ఢీకొని మరొకరు గురువారం మృతి చెందారు. నాతవరం ఎస్‌ఐ డి.శేఖరం అందించిన వివరాలివి. ఎం.బి.పట్నం గ్రామానికి చెందిన జివిరెడ్డి అప్పలనాయుడు(39) విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. తన ఇల్లు పశువుల పాక కలిసి ఉండడంతో ఇంటి నుంచి పశువుల పాకకు విద్యుత్ సరాఫరా ఉంది. పశువులకు మేత వేసేందుకు వెళ్తుండగా మార్గ మధ్యంలో వేలాడుతున్న విద్యుత్ వైరు తగిలి షాక్ కొట్టడంతో అప్పలనాయుడు అక్కడక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు. అప్పలనాయుడుకు భార్యా పిల్లలు ఉన్నారన్నారు. అలాగే గుమ్మడిగొండ గ్రామానికి చెందిన సుర్ల శ్రీరామ్ గురువారం ఉదయం పశువులకు మేత వేసేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో ఆర్‌అండ్‌బి రోడ్డుపై గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొని వెళ్లిపోయింది. దీంతో శ్రీరామ్(42) తీవ్రంగా గాయపడి సంఘటన స్థలంలోనే మృతిచెందాడు.

మృతుని భార్య కుమారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్‌ఐ శేఖరం తెలిపారు.

300 కిలోల గంజాయితో నలుగురు పట్టివేత

- నిందితుల నుంచి తుపాకీ స్వాధీనం





పట్టుబడిన గంజాయి, నిందితుల వద్ద లభ్యమైన తుపాకీ

సాక్షి, పాడేరు : హుకుంపేట మండలం కామయ్యపేట జంక్షన్ ప్రాంతంలో గురువారం సాయంత్రం అక్రమంగా రవాణా అవుతున్న 300 కిలోల గంజాయితో వాహనాన్ని పట్టుకున్నామని, అలాగే నిందితుల నుంచి మేగజైన్ లేని తుపాకీని కూడా స్వాధీనం చేసుకున్నామని పాడేరు సీఐ సుధాకర్ సాక్షికి తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు హుకుంపేట ఎస్‌ఐ, ఇతర సిబ్బందితో కలిసి కామయ్యపేట జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేపట్టగా గంజాయి అక్రమ రవాణా వెలుగు చూసిందన్నారు. గంజాయితో పట్టుబడిన ఎక్స్‌యూవీ వాహనాన్ని సీజ్ చేశామని, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నామన్నారు.

బాలికను మోసగించిన బాలుడు పరార్

అచ్యుతాపురం(అనకాపల్లి): పూడిమడక గ్రామంలో సంచలనం సృష్టించిన మైనర్ బాలుడు, బాలికల ప్రేమ విషయం చర్చనీయాంశమైంది. వివరాలివి. 9వ తరగతి చదువుతున్న బాలికతో అదే గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలుడు ప్రేమించుకున్న నేపథ్యంలో ఒకరికొకరు దగ్గరయ్యారు. దీంతో బాలిక గర్భవతి అయిన విషయం బయటకు పొక్కడంతో తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో చర్చలు జరిపారు. బాలికకు న్యాయం చేసేందుకు పెద్దలు ప్రయత్నించినప్పటికీ, బాలుడు కట్నం డిమాండ్ చేయడంతో బాలిక కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. బాలుడిపై పోక్సో కేసు నమోదు చేయడంతో సదరు బాలుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు బాలికను వైద్య పరీక్షలు నిమిత్తం తరలించారు. త్వరలోనే బాలుడ్ని అదుపులోకి తీసుకొని తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉద్యానవన మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం

ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ ఆదేశం

సాక్షి, పాడేరు : ఈ నెలాఖరు నాటికి ఉద్యానవన మొక్కలు నాటే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో ఆర్. గోపాలకృష్ణ ఆదేశించారు. చెరువులు ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో అమృత్ సరోవర్ కింద చెరువులను అభివృద్ధి చేయాలని సూచించారు. గురువారం 11 మండలాల ఎంపీడీవోలు, ఉపాధిహామీ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో ఐటీడీఏ కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ అమృత్ సరోవర్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. మిషన్ అమృత్ సరోవర్, లేబర్ మొబిలైజేషన్, జగనన్న స్వచ్ఛ సంకల్పం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, జాబ్ కార్డుల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై ఉపాధిహామీ అధికారులు, ఎంపీడీవోలతో సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధం, పరిశుభ్రతపై బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. చింతపల్లి మండలం జాజులపాలెం నుంచి అంజలి శనివారం, పెదబయలు మండలం గుల్లెలి నుంచి కొండ్రుం రహదారి పనులు, జామిగుడ రోడ్డు పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. చింతపల్లి-సీలేరు ప్రధాన రహదారి నిర్మాణపు పనులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాడు-నేడు పనుల పురోగతిపైనా ఆరా తీశారు. మిషన్ కనెక్ట్ పాడేరు, మనబడి నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈలు డీవీఆర్‌ఎం రాజు, వేణుగోపాల్, ఉపాధి ఏపీడీ గిరిబాబు పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించండి

బుచ్చెయ్యపేట : పంచాయతీ రికార్డులను అధికారులు ఎప్పటికప్పుడు సరిచేసి పారదర్శకంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) శిరీషారాణి తెలిపారు. గురువారం సాయంత్రం ఆమె దిబ్బిడి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఏ రోజు చేసిన పనుల రికార్డులను ఆ రోజే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి రాధారాణికి సూచించారు. గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఎంపీడీవో సువర్ణరాజు, సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం పాల్గొన్నారు.



దిబ్బిడిలో రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో శిరీషారాణి

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ **TMU University : Largest** University in India : AGBSC @ ICAR, B.Tech, B.Sc : Forensic / BDS / Pharma.D, Call : 82473 50940 [V- 267]

Real Estate

FLAT FOR SALE

■ **Ready to occupy New 2 B/R 1127 Sft. Flat** with Parking at Atchutapuram Rs 25 Lakhs. Loan Available & VUDA Approved Plot for Sale at ATCHUTAPURAM. Ph : 95507 37266 [V- 1388]

PLOT FOR SALE

■ కొత్తవలస ఆదిత్యనగర్ నందు ఈస్ట్ ఫేసింగ్‌లో గల 222 గజాలు (40x50) VUDA Plot అమ్మకమునకు కలదు. LP No.28/2010. ఫోన్: 94937 07906 [V-1375]

Services

ASTROLOGY

■ శ్రీ సాయిదుర్గ జ్యోతిష్యాలయం: స్త్రీ / పురుష, ప్రేమ, వశీకరణ, పెళ్ళి, గృహ దోష, అనారోగ్య మీ ఎటువంటి సమస్యలకైనా 21 రోజుల్లో పరిష్కారం. SR షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్తగాజువాక. 7702201190. [W-783776]

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 9603055647, 7995392747 [G-557]

BUSINESS OFFER

■ వెస్టర్న్ గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్‌తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2585]

GOLD LONS

■ **లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్** తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]

T.V. REPAIR

■ **93901 94160 SK** ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేర్ చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5198]

■ **SVS TV రిపేర్స్ : 83677 16961** LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791210]

Wanted

■ విశాఖపట్నంలో సెక్యూరిటి గార్డ్స్ 35 మంది కావలెను. ఎత్తు 5'.6" 10th పాస్/ఫెయిల్, ఉచిత భోజనం+ నివాసం జీతం:14,000, PF &ESI ✆ 95337 73801 [B-1234919]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784286]

■ డిటిడిసి కొరియర్ **MVP Colony లో** చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. Sal : 10,000/-. ఫోన్ : 91333 83004, 98484 88933 [V-9576]

■ **Wanted Urgent & Filing persons,** System Operators for Project work Qlf : SSC / Inter / Degree. Cont : 98662 20177, 98490 54023 [V-9575]

■ **Wanted Lady Teachers with 3 years Exp.** from LKG to 2nd Std, English fluency must. * N.T.School, Akkayyapalem, VSP-16. Ph : 93987 09459 [V-3668]

■ **Wanted Female Teachers for** pre-primary & classes 1 st to 3rd Std. & Social & Science Teachers for Classes 4th to 7th Std. Cont : 79932 65416 [V-791138]

■ ఫర్నిచర్ డెలివరీ ఆటో నడుపుటకు డ్రైవర్స్ కావలెను. (జీతం : 16000/–) & హెల్పర్స్, సూపర్‌వైజర్ కావలెను. ఫోన్ : 77299 49079 [V-9574]

■ గుంటూరు దగ్గర గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ తెలిసిన జూనియర్ లాయర్స్ మరియు డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 9666114383/7207007725 [G-790807]

■ విశాఖపట్నంలోని జనరిక్ మెడికల్ షాపు నందు పని చేయుటకు అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. సంప్ర॥ 7287878753, 9248519189 [G-556]

■ డైరెక్ట్ జాబ్స్ న్యూ ఆఫీస్ కొరకు అడ్మిన్ టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్ టెక్నిషయన్స్, ప్యాకింగ్ & డెలివరీ 10th to డిగ్రీ Male (or) Female. జీతం : 12k to 15k. ఫోన్ : 90324 21867 [V-778042]

■ **MSN** ఆగ్రో సీడ్స్ సంస్థలో వర్క్‌చేయుటకు యువతి/యువకులు (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. ఇంట్లో వుండి డేటా పార్వర్డ్ చేస్తూ నెలకు జీతం: 13-18 వేలు, Age : 18 – 35, సంప్ర: 9748059866, 9748059819. [C-1196646]

■ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ యందు పర్మినెంట్‌గా చేయుటకు B.Tech, డిప్లమా, ITI (ALL), Any డిగ్రీ, MBA (HR) స్త్రీ/ పు కావలెను. జీ: 15–45 వేలు. 9110562794. [M-1176850]

■ **Speech therapist-1,** Occupational therapist-1, Special educator-1 Location: vizianagaram. Call : 81060 30329, 94945 89726. [S-1227261]

■ ఋషికొండ, ఎండాడ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs. డ్యూటీ, జీతం : రూ.15,000/– సంప్రదించండి ✆: 97057 67888, 97051 56111 [R-169]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీ లించిన పిదప ప్రతిస్పందించాల్సింది‌గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

న్యాయం కావాలి

▶ 1వ పేజీ తరువాయి

చేశారు. అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి పేరుతో నిర్మిస్తున్న వాణిజ్య సముదాయం నిర్మాణంలో కూలి పనికి వచ్చి ప్రాణాలు కోల్పోయిన కార్మికుడు జర్తా చందు మృతిపై సమగ్ర విచారణ జరపాలంటూ మృతుడి భార్య అచ్చుమ్మతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు ఏరియా ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద బైఠాయించి ఆందోళన నిర్వహించారు. భద్రతా ప్రమాణాలు పాటించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బిల్డింగ్ యజమాని, కాంట్రాక్టర్లను అరెస్టు చేయాలంటూ నినాదాలు చేశారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని సమగ్ర విచారణ జరిపించాలని భార్య అచ్చుమ్మ పేర్కొన్నారు. కార్మికుడి మృతితో రోడ్డున పడిన బాధిత కుటుంబాన్ని బిల్డింగ్ నిర్మాణదారుడు ఆదుకోవాలని నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళన వద్దకు ఎమ్మెల్యే చేరుకుని మృతుడి భార్య, పిల్లలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్న సంఘటన జరిగితే ప్రభుత్వంపై విమర్శలు చేసే అయ్యన్నపాత్రుడు, ఆయన నిర్మిస్తున్న బిల్డింగ్‌పై నుంచి పడి కార్మికుడు మృతి చెందితే మానవతా దృక్పథంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోకపోవటం దురదృష్టకరమన్నారు. అయ్యన్నపాత్రుడి కుటుంబ సభ్యులు కేసు నుంచి తప్పించుకునేందుకు నాలుగు నెలల క్రితం నుంచి పని చేస్తున్నట్లు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రమణను కాంట్రాక్టర్‌గా పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో జరిగే ప్రమాదాలకు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసే అయ్యన్నపాత్రుడు కూడా బాధిత కుటుంబానికి కోట్లలో నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించి అవసరమైతే బిల్డింగ్‌ను సీజ్ చేయమని కోరతామన్నారు. చిన్న సంఘటనకు కూడా రోడ్డు మీదకు వచ్చి వీరంగం సృష్టించి దేశ నాయకులుగా చెప్పుకునే వారు ఇప్పుడు కనిపించకపోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్మికుడు ఉదయం 10 గంటల లోపే మరణిస్తే మధ్యాహ్నం వరకు భార్యకు తెలియకుండా గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. బాధితుడి భార్య అనుమానం వ్యక్తం చేస్తున్నందున కార్మికుడి మృతిపై సమగ్ర విచారణ జరిపాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరపున వైఎస్సార్ బీమా ద్వారా బాధిత కుటుంబాన్ని అదుకుంటామన్నారు. ఈ ఆందోళనలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివ, కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, సిరసపల్లి నాని, జగదీశ్వరి, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీసా బేగం, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ ఆరుగుల రాజుబాబు, గొలుగొండ ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, ఏపీ ఆదివాసీ సంఘ నాయకులు మొడ్డం రాజుబాబు, గుమ్మిరేవుల సర్పంచ్ ఎస్.బుజ్జి తదితర్లు పాల్గొన్నారు.

బిల్డింగ్ కాంట్రాక్టర్ అరెస్టు

అయ్యన్నపాత్రుడి బిల్డింగ్ కాంట్రాక్టర్ గవిరెడ్డి రమణను అరెస్టు చేశామని టౌన్ ఎస్సై దివాకర్ తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు కాంట్రాక్టర్‌ను స్టేషన్ బెయిల్ మీద విడిచి పెట్టినట్టు చెప్పారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నర్సీపట్నం: మృతి చెందిన కార్మికుడి కుటుంబాన్ని పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి పరామర్శించారు. నిర్మాణంలో ఉన్న భవనం నుంచి పడి గిరిజనుడు జర్తా చందు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నర్సీపట్నం పోలీసు స్టేషన్‌కు వచ్చిన మృతుని భార్య అచ్చుమ్మ, పిల్లలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన ప్రాంతానికి చెందిన జర్తా చందు కూలి పనుల నిమిత్తం వచ్చి మృతి చెందటం బాధకరమన్నారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగేందుకు తాను కృషి చేస్తానన్నారు. ఆధారం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని బిల్డింగ్ కాంట్రాక్టర్‌ను కోరామన్నారు. బాధిత కుటుంబానికి అన్యాయం జరిగితే తాను ఊరుకోనన్నారు. ప్రభుత్వపరంగా సహాయం త్వరగా అందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఇక సత్వర వైద్యం

▶ 1వ పేజీ తరువాయి

వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.

ఏరియా ఆస్పత్రి స్థాయి పెంపు

రంపచోడవరం ఏరియా ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ గత టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే అది కేవలం కాగితాలకే పరిమితమైంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత అదనంగా 50 పడకల ఏర్పాటు కోసం నిధులు కేటాయించడంతో భవన నిర్మాణ పనులు దాదాపుగా పూర్తవుతున్నాయి. ఇందు కోసం రూ.12కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీంతో రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో వంద మంది ఇన్‌పేషెంట్‌లుగా వైద్య సేవలు పొందవచ్చు. ప్రసవానికి ముందే గర్భిణులు ఆస్పత్రికి చేరుకుని ఉండేందుకు కొత్తగా నిర్మిస్తున్న భవనంలో వసతులు ఏర్పాటు చేస్తున్నారు.



రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో నిర్మాణం జరుగుతున్న 50 పడకల ఆస్పత్రి భవనం

త్వరలో వైద్యాధికారుల పోస్టుల భర్తీ

ఏజెన్సీ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నెలాఖరులోగా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఏజెన్సీలో ప్రస్తుతం 18 పీహెచ్‌సీలు ఉన్నాయి. కొత్త పీహెచ్‌సీలు ఏర్పాటు చేయడంతో పాటు గతంలో ఉన్న పీహెచ్‌సీలకు కొత్త భవనాలు మంజూరు చేశారు.

– అనూషా, ఏజెన్సీ వైద్య ఆరోగ్య శాఖాధికారి, రంపచోడవరం

గిరిజన విద్యా సంస్థల్లోకి బయట వ్యక్తుల ప్రవేశం నిషేధం


▶ 1వ పేజీ తరువాయి

జారీ చేసినట్టు పేర్కొన్నారు. హైకోర్టు జువెనైల్ జస్టిస్ ఆదేశాలను కళాశాల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, వసతిగృహ నిర్వాహకులు తూచా తప్పకుండా అమలు చేయాలని సూచించారు. బయట వ్యక్తులు విద్యాసంస్థలలోకి ప్రవేశిస్తే సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, వసతిగృహ సంరక్షకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని డీడీ ప్రకటనలో పేర్కొన్నారు.

సీఐ చొరవతో రోడ్డుకు మరమ్మతులు

అరకులోయ రూరల్: అరకు సీఐజీడిబాబు చొరవతో రహదారికి మరమ్మతులు చేపట్టారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన రహదారి వైఎస్సార్ జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్సు వరకు గురువారం మరమ్మతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు గోతుల మయంగా మారడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను గుర్తించి మరమ్మతులు చేపట్టామని ఆయన వివరించారు. అరకు ఎస్ఐలు సతీష్, సంతోష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రహదారికి మరమ్మతులు చేయిస్తున్న సీఐ దేముడుబాబు

క్లుప్తంగా...

సేవలతోనే గుర్తింపు



వలంటీర్లకు సేవా పురస్కారాలను అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరి, అధికారులు

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో గ్రామ వలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను ఎంపీపీ బాక ఈశ్వరి మంగళవారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ సేవలతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. సేవాభావంతో వలంటీర్లు ఎనలేని సేవలందిస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకనుగుణంగా కష్టపడుతున్న వలంటీర్లను అభినందించారు. ఎంపీడీవో భాగ్యారావు, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, సర్పంచ్ హరి, నాయకురాలు శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుక



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

కొయ్యూరు: చీడిపాలెం పంచాయతీ సింగవరం కృష్ణుడు ఆలయంలో గురువారం కృష్ణాష్టామి వేడుకలను విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి హోమం, అభిషేకాలు జరిపారు. వేడుకలో భాగంగా కృష్ణుడి విగ్రహాన్ని ఊరేగించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. అన్నసమారాధన నిర్వహించారు. సత్య, మల్లిబాబు, రామకృష్ణ, శివయ్య, సన్యాసిరావు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ఆధార్ సేవలు



సచివాలయ సిబ్బందికి కంప్యూటర్లను అందజేస్తున్న ఎంపీపీ కుమారి, ఎంపీడీవో ఇమ్మానుయేలు

గూడెంకొత్తవీధి: సంకాడ, రింతాడ–2 గ్రామ సచివాలయాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఇమ్మానుయేలు గురువారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో ఆధార్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ సేవల నిర్వహణపై డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. అనంతరం సిబ్బందికి కంప్యూటర్లు అందజేశారు. ఈవోపీఆర్డీ పాపారావు, కార్యదర్శులు బాలకృష్ణ, వైఏ రెడ్డి, నాయకుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ల మండల కార్యవర్గం ఎన్నిక

గూడెంకొత్తవీధి : గ్రామ వలంటీర్ల మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సాయిపవన్, ప్రధాన కార్యదర్శిగా కోటిబాబు, ఉపాధ్యక్షుడిగా పుష్ప, సంయుక్త కార్యదర్శిగా గిరి, కోశాధికారులుగా ప్రసాద్, మణి, సభ్యులుగా బాలు, శంకర్, సుహాసిని, మీనా,రమేష్, శ్రీను, కోటిబాబు, దేవేంద్ర తదితరులను ఎన్నుకున్నారు.

అమ్మా.. బాగున్నారా.. పథకాలు అందుతున్నాయా!

- జర్జుల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం
- సంక్షేమ పథకాల అమలుతీరుపై ఆరా తీసిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

ముంచంగిపుట్టు: అమ్మా బాగున్నారా.. పథకాలు అందుతున్నాయా.. మీకు ఇంకా ఏమైనా సమస్యలున్నాయా..అంటూ ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ వర్షం పడుతున్నా ముందుకు సాగారు అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ. జర్జుల పంచాయతీ కేంద్రంతో పాటు కులబీరు, చిన్నతమ్మెంగుల, అమలగూడ, బొదిలిగూడ, గుర్రాలబైయలు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం



గుర్రాలబైయలులో గిరిజన మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 261 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమకు పథకాలు సక్రమంగా అందుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టారని, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. గిరిజన అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగనన్న అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, సర్పంచ్‌లు పార్తిమ్మ, రమేష్, బాబురావు, నీలకంఠం, గంగాధర్, ఎంపీటీసీలు విజయలక్ష్మి, సుబ్బలక్ష్మి, ఎంపీడీవో కుమార్, సీఐ సత్యనారాయణ, తహసీల్దార్ నర్సమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు పద్మారావు, అర్జున్, మత్స్యలింగం, జగబందు, దాసు, పులిరాజు, జయదేవ్, కొండలరావు, జగన్నాథం, జగన్, రాంబాబు, ఈవోపీఆర్‌డీవో చిన్నాన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు

ముంచంగిపుట్టు: మండలంలోని వైఎస్సార్ కాలనీకి చెందిన పది కుటుంబాలు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సమక్షంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కుండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరామని పలువురు చెప్పారు. ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ జగనన్న పాలననే గిరిజనులు కోరుకుంటున్నారన్నారు. ఎంపీపీ సీతమ్మ,



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ

నాయకులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ చరిత్రాత్మకం



పట్టాలు అందిస్తున్న ఎంపీపీ నీలవేణి, తహసీల్దార్ తదితరులు

అనంతగిరి: గుమ్మకోట పంచాయతీలో 150 మంది రైతులకు పోడు పట్టాలను ఎంపీపీ శెట్టి నీలవేణి అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేయడం మన్నారు. గుమ్మకోట గురుకులం పాఠశాలను సందర్శించి, విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. భీమవారం పీహెచ్‌సీలోని వైద్య సేవలపై తహసీల్దార్ రాంబాయి, ఎంపీపీ ఆరా తీశారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అప్పారావు, ఎంపీటీసీ తౌటినాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ డిపోల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

గూడెంకొత్తవీధి: సప్పర్ల, దారకొండ, సీలేరు, గుమ్మిరేవుల డీఆర్ డిపోలను బీఎం కృపానందం గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జీసీసీ డిపోల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ ఆదేశాలతో డిపోల నిర్మాణానికి స్థల సేకరణ, మరమ్మతు తదితర అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. మండలంలోని 38 డిపోల స్థితిగతులపై నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు. డిపోల్లో అటవీ ఉత్పత్తులు, నిత్యావసర సరకులు విక్రయాలకు ప్రణా



దారకొండలో డిపో పరిస్థితిపై సమీక్షిస్తున్న బీఎం కృపానందం

ళిక సిద్ధం చేస్తున్నామన్నారు. సర్పంచ్ రాజు, బీసీ సెల్ నేత బుజ్జి, సేల్స్‌మెన్ నర్సింగ్ తదితరులున్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

సాక్షి, పాడేరు : వైఎస్సార్‌సీపీ పాడేరు మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్టు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చెప్పారు. తలారిసింగిలో తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న నేతలంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు.

ప్రజల చెంతకే పాలన

హుకుంపేట: గూడ గ్రామ సచివాలయాన్ని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం గురువారం సందర్శించారు. సచివాలయానికి వచ్చిన గిరిజనులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన అందుతోందని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక ఆశ్రమ పాఠశాల సందర్శించేందుకు వెళ్లగా గేటు తీయలేదని, చాలాసేపు నిరీక్షించినా ఫలితం లేకపోయిందని ఈ మేరకు హెచ్‌ఎం, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఐటీడీఏ పీవో, ఇతర అధికారులను కోరారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

అనంతగిరి: అనంతగిరి పంచాయతీ మారుమూల నంది గుమ్మి గ్రామానికి సచివాలయ మహిళా పోలీసు వసంత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సంధ్య గురువారం వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు గ్రామ సచివాలయ కేంద్రం సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. సమస్యలను సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు యూనిఫాం అందజేత

గూడెంకొత్తవీధి : దేవరాపల్లి పంచాయతీ కొట్నాపల్లి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం క్లాత్‌ను పంపిణీ చేసినట్టు ఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి చెప్పారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

అరకులోయ రూరల్: స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో, జీపు, ట్యాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు. ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలను సక్రమంగా పార్కింగ్ చేయాలని సూచించారు. ప్రయాణికులతో స్నేహభావంతో మెలగాలన్నారు.

128 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

జి.మాడుగుల: విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా ఆస్పత్రులు, వైద్య సిబ్బందిని సంప్రదించాలని వైద్యాధికారి డాక్టర్ విఘ్నేష్ చెప్పారు. మండలంలో నుర్మతి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 128 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరుగురు జ్వరపీడితులకు ఆర్‌టీడీ పరీక్షలు నిర్వహించి మలేరియా లేదని, సాధారణ జ్వరాలుగా నిర్ధారించారు. వారికి మందులు అందజేశారు. ఎంపీహెచ్‌ఈవో నడికట్ల ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్‌లు శోభన్, గిరి, ఎంఎల్‌హెచ్‌పీ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ

సాక్షి, పాడేరు : బాకూరు ఎంపీపీ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్‌లను విద్యార్థులకు సర్పంచ్ వెంకటరమణరాజు గురువారం పంపిణీ చేశారు. పార్టీలకతీతంగా జగనన్న విద్యా కానుక కిట్లను టీడీపీ సర్పంచ్ పంపిణీ చేయడంపై అందరూ సంతోషం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్‌పై అవగాహన

కొయ్యూరు: రైతులు ఈ–క్రాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ఏవో కృష్ణవేణి సూచించారు. ఈ మేరకు రైతులు ఆధార్, పట్టా జెరాక్స్, ఫోన్ నంబర్‌తో ఆర్‌బీకేలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

అరకులోయ రూరల్/చింతపల్లిరూరల్: అరకులోయ, చింతపల్లి ప్రభుత్వ ఐటీఐలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాళ్లు డి.వెంకటేశ్వరరావు, రాజారావు గురువారం తెలిపారు. వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీకి అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఐటీఐలలో సంప్రదించాలని కోరారు.

అల్లూరి దాడికి వందేళ్ల పండగ

చింతపల్లి : చింతపల్లి పోలీసు స్టేషన్‌పై అల్లూరి సీతారామరాజు దాడి చేసి ఈ నెల 22తో వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే వేడుకను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య పిలుపునిచ్చారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో ఎంపీడీవో సీతయ్య సమావేశం నిర్వహించారు. బాలయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నారని, విజయవంతం చేయాలని కోరారు. ఎంపీపీ బాబురావు, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, ఏపీవో కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు

ముంచంగిపుట్టు: దార్రెల పంచాయతీ డి.కుమ్మరిపుట్టు, పేట మాళిపుట్టు గ్రామాల్లో కిలగాడ పశువైద్యాధికారి సౌజన్యదేవి ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. 232 గొర్రెలకు , మేకలకు నట్టల నివారణ మందు వేశారు. జర్జుల పంచాయతీ కేంద్రంతో పాటు జప్పారు, దోడిపుట్టు గ్రామాల్లో ముంచంగిపుట్టు పశు వైద్యాధికారి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించి 370 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ టీకాలు వేశారు.

నేటి 'స్పందన' రద్దు

సాక్షి, పాడేరు : శ్రీకృష్ణ జన్మాష్టమి శుక్రవారం పాడేరు ఐటీడీఏలో జరగనున్న స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వాసులందరూ స్పందన కార్యక్రమానికి రావొద్దని, వచ్చే శుక్రవారం యథావిధిగా స్పందన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

క్లుప్తంగా...

ముస్సోరిలో అరకు ఎంపీ మాధవి స్టడీ టూర్



ముస్సోరిలో ఎస్సీ,ఎస్టీ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఎంపీ గొడ్డేటి మాధవి

సాక్షి,పాడేరు : ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కేంద్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ స్టడీ టూర్ గురువారం ప్రారంభమైంది. ఈ రాష్ట్రంలోని ముస్సోరి నగరంలో ఎస్సీ,ఎస్టీ సంక్షేమ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్, ఎంపీ మాధవితో పాటు ఇతర గౌరవ సభ్యులందరికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఎస్సీ,ఎస్టీ సంక్షేమ కమిటిటీ సభ్యులంతా సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు.


సరిహద్దులో విదేశీయుల సందడి



ఒనకఢిల్లీ వారపు సంతలో ఇటలీ దేశస్తులు

ముంచంగిపుట్టు: ఆంధ్ర–ఒడిశా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన ఒనకఢిల్లీలో గురువారం వారపు సంతలో ఇటలీ దేశస్తులు సందడి చేశారు. సంతలోని బొండా జాతి ఆదివాసీలతో కలిసి ఫొటోలు దిగారు. బొండా మహిళలు సంతకు తీసుకువచ్చిన పూసలు, కడియాలను కొనుగోలు చేశారు. మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం, వించ్ హౌస్, డుడుమ జలపాలం, డుడుమ జలాశయాలను సందర్శించారు. చాలా రోజుల తరువాత మళ్లీ ఒనకఢిల్లీ వారపు సంతలో విదేశీయుల సందడి కనిపించింది.

శ్రమదానంతో రహదారికి మరమ్మతులు



శ్రమదానంతో రహదారి పనులకు రాళ్లను పేర్చుతున్న గిరిజనులు

గూడెంకొత్తవీధి : మండలంలోని మారుమూల గ్రామమైన ఎ.ధారకొండ పంచాయతీలోని గొల్లపల్లి సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారి శిథిలమైంది. దీంతో బుధవారం గ్రామస్తులంతా కలిసి కొట్టుకుపోయిన రహదారిని బాగు చేసేందుకు శ్రీకారం చుట్టారు. గెడ్డలోని పెద్ద పెద్ద రాళ్లను శ్రమదానంతో సమాంతరంగా పేర్చి రహదారి మార్గం ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి గెడ్డ వద్ద కల్వర్టు నిర్మించాలని వారు కోరుతున్నారు.

మన్నెంలో మొనగాడు



కలెక్టర్ సుమిత్‌కుమార్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న చిట్టిబాబు



సినీ నటుడు సుమన్, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ నుంచి పతకం అందుకుంటున్న చిట్టిబాబు



సాధనలో నిమగ్నమైన చిట్టిబాబు

కరాటేలో చిట్టిబాబుకు ఎదురేలేదు. కృషి, పట్టుదలతో మారుమూల పల్లె నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు. చిన్న వయసులోనే ఎన్నో పతకాలు సాధించారు. ఒక పక్క కరాటేలో రాణిస్తూనే వీఆర్వోగా ప్రభుత్వ కొలువు సాధించి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

- మార్షల్ ఆర్ట్స్‌లో రారాజు చిట్టిబాబు
- కరాటేలో రాణింపు.. మరోవక్క వీఆర్వోగా కొలువు

అరకులోయ రూరల్ : మండలంలోని మారుమూల లోతేరు పంచాయతీ కేంద్రంలో మధ్య తరగతి గిరిజన కుటుంబానికి చెందిన పాంగి చిట్టిబాబుకు చిన్నప్పటి నుంచి కరాటేపై ఆసక్తి ఎక్కువ. హైస్కూల్‌లో చదువుతున్నప్పుడు కరాటేలో తర్ఫీదు పొందాడు. పాడేరు ఐటీడీఏ ప్రోత్సాహంతో పలు దేశాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. బంగారు, వెండి పతకాలు సాధించి ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారు.

ప్రస్థానమిలా..



సాధించిన పతకాలతో చిట్టిబాబు

విశాఖలోని డ్రాగన్ ఫోర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో 2010లో చేరాడు. అక్కడ అకాడమి నిర్వాహకుడు చిగురుపల్లి సతీష్‌కుమార్ ప్రోత్సాహంతో తర్ఫీదు పొందాడు. జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. అరకులోయలోని అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్‌లో టెన్త్ వరకు చదివాడు. అరకులోయ సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఇంటర్, పెందుర్తి విస్టమ్ కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఇరగాయి పంచాయతీ సచివాలయ వీఆర్వోగా పనిచేస్తున్నాడు. ఈనెల 19 నుంచి 23 వరకు థాయిలాండ్ పుకెట్ నగరంలో రాజభట్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరిగే థాయిలాండ్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్, సీనియర్ విభాగం బ్లాక్‌బెల్ట్ 55 కిలోల కేటగిరీలో పాల్గొంటున్నట్టు చిట్టిబాబు తెలిపారు.

సాధించిన పతకాలు..

- 2011లో విశాఖ వేదికగా జరిగిన జిల్లా స్థాయి కుంగ్‌ఫూ, చాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్
- 2011లో విశాఖలో రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో బంగారు పతకం
- 2012లో పార్వతీపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం
- 2013లో విశాఖ వేదికగా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో సినీ నటుడు సుమన్ చేతులమీదుగా బ్లాక్ బెల్ట్
- **2014లో గుజరాత్‌లో నిర్వహించిన 12డ**బ్ల్యూకేఐ అంత**ర్జాతీయ పోటీల్లో గోల్డ్ మెడల్**
- **2015 విశాఖ వేదికగా జరిగిన ఆల్‌ఇం**డియా కరాటే **పోటీల్లో వెండి పతకం**
- **2016లో మహారాష్ట్రలో జరిగిన ఇండో**–నేపాల్ పోటీలో **బంగారు పతకం**
- 2017లో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం
- 2019లో థాయిలాండ్‌లో దేశం బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీల్లో ప్రతిభ
- 2022లో ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో వెండి పతకం

ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలు



ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలు సాధించి దేశానికి గుర్తింపు తెస్తా. ఇప్పటికే వివిధ పోటీల్లో పాల్గొంటున్న తనకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంతో మంది దాతలు అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నారు. వారి సహకారం ఎన్నటికీ మరువలేనిది.

– చిట్టిబాబు, కరాటే మాస్టర్, లోతేరు, అరకులోయ మండలం

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు: ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలన్న ఏకైక లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం జెడ్పీటీసీ వారా నూకరాజు, ఎంపీపీ బడుగు రమేష్‌తో కలిసి డౌనూరు,నడింపాలెంలో గ్రామ సచివాలయ భవనాలను, బంగారంపేటలో రైతుభరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డౌనూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డౌనూరు, మూలపేట పంచాయతీల్లో పలు సంక్షేమ పథకాలకు రూ.15కోట్లు వెచ్చించామన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గుర్తింపు పొందిన సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతో వందలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అర్హులైన గిరిజనులందరికీ ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చామని చెప్పారు. నడింపాలెంలో సచివాలయ భవనాన్ని ప్రారంభించిన తరువాత ఆమె బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఉన్నత లక్ష్యాలతో చదవాలని విద్యార్థులకు సూచించారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, పార్టీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, డౌనూరు ఎంపీటీసీలు బిడిజన అప్పారావు, బూత్ కమిటీ కన్వీనర్ పాట్టిక పోతురాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆర్.ముసిలినాయుడు, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మేరీరోజ్, పీఆర్‌డీఈ నరీన్ కుమార్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



నడింపాలెంలో సచివాలయ భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

వైద్యసిబ్బంది సాహస ప్రయాణం

ముంచంగిపుట్టు: మండలంలో గల సుజనకోట పంచాయతీ తాల్లబుతోట, కుమ్మరిపుట్టు, నర్సిపుట్టు గ్రామాలకు కిలగాడ వైద్య సిబ్బంది సాహస ప్రయాణం చేశారు. ఎన్‌సీడీ సీడీ ఆన్‌లైన్ సర్వే కోసం కుమ్మరిపుట్టు వద్ద నాటుపడవపై ప్రయాణించి గ్రామాలకు చేరుకున్నారు. 26 మందికి సంబంధించి సర్వే వివరాలు సేకరించారు. గ్రామాల్లో నిర్వహించిన శిబిరంలో 68 మందికి వైద్యం అందించారు. వైద్య సిబ్బంది సుబ్రమణ్యం, శ్రీను, లలిత, సుశీల, పుణ్యవతి, మహేశ్వరి పాల్గొన్నారు.



నాటు పడవపై వెళ్తున్న కిలగాడ వైద్య సిబ్బంది

ముంచంగిపుట్టులో ఇంటర్ పరీక్షలు రాసేలా చర్యలు

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



ఐటీడీఏ పీవోతో ఫోన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్గుణ

ముంచంగిపుట్టు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం అరకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఇంటర్ పరీక్ష కేంద్రం పెదబయలులో ఏర్పాటు చేయడం వల్ల ప్రతి సంవత్సరం పరీక్షలు రాసేందుకు ఇబ్బందులు పడుతున్నామని సమస్యను విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఫోన్లో ఐటీడీఏ పీవోతో పరీక్ష కేంద్రం విషయంపై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు ముంచంగిపుట్టు కేంద్రంలోనే రాసేలా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే ఇంటర్‌బోర్డు అధికారులతో మాట్లాడినట్టు చెప్పారు. వారు సైతం సానుకూలంగా స్పందించారన్నారు. ఎంపీపీ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.